మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## డిసెంబర్ 8 వరకు ఓటర్ నమోదు సవరణలకు అవకాశం

**-అదనపు కలెక్టర్ రమేష్**

**మెదక్ అర్బన్, నవంబర్21 ప్రభాతవార్త:** ఓటర్ జాబితా సవరణలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ డిసెంబర్ 8వ తేదీ వరకు కొత్త ఓటర్ నమోదుతో పాటు సవరణలకు అవకాశం ఉన్నందున ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 26, 27వ తేదీలలో, డిసెంబర్ 3, 4వ తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక నమోదు కార్యక్రమం బూత్ లెవెల్ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టనున్నామని తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, ఎన్‌వీఎస్‌పీ.ఇన్ వంటి ఆన్‌లైన్ పద్ధతుల్లో కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిరాం, స్టేట్ స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమీషనర్లు, తహాశీల్దార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ బూత్‌ని సందర్శించిన కేంద్ర బృందం



పోలింగ్ స్టేషన్‌ను సందర్శిస్తున్న దృశ్యం

**దుబ్బాక, నవంబర్ 21, ప్రభాత వార్త:** ఎన్నికల ఆడిట్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా కేంద్ర ఎన్నికల బృందం దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామం లోని పోలింగ్ స్టేషన్‌ని సోమవారం సందర్శించారు. పోలింగ్ స్టేషన్‌లో ఉన్న వసతులను, మౌళిక సదుపాయాలను పరిశీలించారు. గ్రామ స్థాయి పోలింగ్ స్టేషన్ బూత్ ఆఫీసర్లను ఫామ్ 6,7,8 లోని ప్రశ్నలను అడుగగా కేంద్ర ఎన్నికల బృందానికి సరైన సమాధానాలు తెలిపారు. వీరి వెంట ఆర్డిఓ అనంతారెడ్డి, తహాశీల్ధార్ సలీం, డిప్యూటి తహాశీల్ధార్ సం దీప్, సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరీష్

## పోడు భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి : కలెక్టర్

**మెదక్ అర్బన్, నవంబర్21 ప్రభాతవార్త:** పోడు భూముల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం శాంతియుతంగా కలిసికట్టుగా పని చేయాలని జిల్లా కలెక్టర్ హరీష్ సూచించారు. సోమవారం పోడు భూములపై కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించినప్పుడే ప్రజల నుంచి సమస్యలతో పాటు, వాగ్వాదాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటిని సానుకూలంగా స్పందించి ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా పరిష్కరించాలని రెవెన్యూ అటవీ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. గొడవలు జరిగే ఆస్కారం ఉన్నప్పుడు స్థానిక పోలీస్‌ల సహాయం తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారుల పనితీరుకు ఎవరైనా అడ్డు తగిలితే అలాంటి వారిని బైండోవర్ చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎ. రవిప్రసాద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బి. కేశురాం, జిల్లా పంచాయితీ అధికారి తరుణ్, ఆర్డీవో సాయిరాం, డీఎస్పీ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో రూ.కోటితో సిసి రోడ్లు : ఎమ్మెల్యే



బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, నవంబరు 21, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు మంజూరైన నిధులతో సిసి రోడ్లు, బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. 1 కోటి రూపాయలతో మండలంలోని మల్గి, రత్నాపూర్, మరియంపూర్, హుమ్నాపూర్, ఇబ్రహింపూర్ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి, మల్గిలో 5 లక్షల రూపాయలతో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. మల్గిలో ఎమ్మెల్యే మాణిక్‌రావుకు గొల్లకుర్మ సంఘం ఆధ్వర్యంలో గజమాలత సత్కరించి గొంగడికప్పి గొర్రె పిల్లలను అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పల్లెను అభివృద్ధి బాటలో దూసుకుపోయేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పనులు చేయిస్తున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి మారుతి యాదవ్, ఉపాధ్యక్షులు పీటర్‌రాజు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉమేష్ పాటిల్, అబ్బెంద మార్తమ్మ, సంగీత రాజు, తిప్పమ్మ, సిద్దారెడ్డి, ఇమ్రాన్, రాజేందర్‌రెడ్డి, సంగమేశ్, సునీల్, అనిల్, మోహన్, లోకేష్ పాటిల్, వీర్‌శెట్టి, రత్నం, అధికారులు కవ్‌లాస్ రాజశేఖర్, క్రిష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సేవరత్న జాతీయ అవార్డు అందుకున్న జీవరత్నం



అవార్డు అందుకున్న జీవరత్నం

**గుమ్మడిదల, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఆదివారం భారతదేశ రాజధాని న్యూ ఢిల్లీలో బహుజన సాహిత్యం అకాడమీ అంతర్జాతీయ మూడవ సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ అంతర్జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, కర్ణాటక రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, ఢిల్లీ కోరల్ బాగ్ ఎమ్మెల్యే విశ్వేస్ రవిజి, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, చేతుల మీదుగా జాతయ సేవారత్న అవార్డును సీనియర్ పాత్రికేయులు జీవరత్నం కు అందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా వివిధ ప్రతిక ప్రిం ట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాలలో సేవలు అందించినందుకుగాను బహు జన సాహిత్య అకాడమీ అంతర్జాతీయ సంస్థ ఈ అవార్డును ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డుతో సమాజంపట్ల మరింత సేవ చేసే బాధ్యతను పెంచిందని ఆయన తెలిపారు. ఈ ఎంపిక చేసినందుకుగాను గౌరవ నల్లా రాధాకృష్ణ, దళితరత్నం ఏర్పుల శ్రీనివాస్, అదే విధంగా సంపూర్ణ ప్రోత్సహాన్ని అందించిన ప్రతి ఒకరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి

**నాగల్‌గిద్ద, నవంబరు 21, ప్రభాతవార్త:** కురుమలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మలిశెట్టి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధి లోని ఔదత్‌పూర్‌లో భక్తకనకదాస్ మహారాజ్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. మచ్చేందర్ మహారాజ్, సర్పంచ్ సురేఖ, నాయకులు గోవింద్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం క్షేత్రస్థాయి నుంచి జరగాలి

## జిల్లాల కలెక్టర్లు శరత్, ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు సూచన



ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలనుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారుల చొరవ చూపాలని కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం కలెక్టరేటులోని గ్రీవెన్‌సహాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (15) ఫిర్యాదులు అందినవి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి అర్జీదారుల తాకిడి చాలా తగ్గింది. అర్జీలను వెంటదివెంట పరిశీలన జరిపి ఆయా సమస్యల పరిష్కారంకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూశాఖకు సంబంధించి వారం రోజులు ప్రత్యేక డ్రైవ్ చేపడ్డటంతో మంచి ఫలితాలు వచ్చాయని, కోర్టు కేసులు, లిటిగేషన్, తదితర మినహా చేయగలిగిన అన్ని సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం క్షేత్రస్థాయి నుండి జరిగితే త్వరితగతిన పూర్తవుతాయని అన్నారు. మీ మీ శాఖల్లో కూడా ఓఎత్రస్థాయి నుండి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలపై దృష్టి పెట్టగలిగితే అర్హులకు సజావుగా ఫలితాలు అందుతాయని అన్నారు. అసరా పెన్షన్స్‌లో అర్హత గలవారు ఎవరైనా మిస్ అయితే వారిని గుర్తించి జాబితాను ప్రభుత్వానికి పంపాలని డిఆర్డిఓ శ్రీనివాసరావుకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షిషా, వీరారెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

### సిద్దిపేట కలెక్టరేట్‌లో..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజావాణిలో జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు నేరుగా ప్రజల సమస్యలను విని పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి ఫిర్యాదు దారులు ఎంతో అశతో కార్యాలయానికి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యమన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారులకు ప్రజావాణి కార్యక్రమంపై నమ్మకం పెరిగిందని ప్రతి వారం సంఖ్య పెరుగుతుందని అధికారులు ఉత్సహంతో పని చేయాలన్నారు. మొత్తం 97 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు గోపాల్‌రావు, అబ్దుల్ రహమాన్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ హక్కుల ఉద్యమాన్ని కొనసాగిస్తాం

## ప్రధాని మంత్రి పంపిణీ చేసిన భూములకు పట్టాలివ్వాలి



కలెక్టరేట్ ఎదుట అందోళన చేస్తున్న భూ బాధితులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** దుబ్బాక మండల పరిధిలోని అకారం గ్రామానికి చెందిన 126 మంది రైతులకు 110 ఎకరాలను అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఇచ్చిన భూములకు ధరణి పట్టాలిచ్చి భూ సరిహద్దులను చూపాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట భూ బాధితులు అందోళన చేపట్టారు. అనంతరం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు భూ హక్కుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పందిస్తూ 15 రోజుల్లో ధరణి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ అకారం గ్రామంలోని 670, 671,672,673,1480 తదితర సర్వేనంబర్లలో 126 మందికి 110 ఎకరాల భూములకు 17 యేండ్ల క్రితం నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ చేతుల మీదుగా పట్టాలను అందజేశారని తెలిపారు. భూ హక్కు పత్రాలు ఇవ్వకపోవడంతో ధరణిలో నమోదు చేయకపోవడంతో రైతులకు రైతుబంధు, రైతుబీమా, పంట రుణాలు అందడం లేదన్నారు. భూములను సర్వే చేసి భూ సరిహద్దులను చూపాలన్నారు. ఎస్సీ కార్పోరేషన్ పంపిణీ చేసిన భూములకు పోరాటం ద్వారా హద్దులు సాధించిన డిబిఎఫ్ ప్రధాని పంపిణీ చేసిన భూములకు సైతం పట్టాలు, హద్దులు సాధించే వరకు భూ హక్కుల ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు ఎగొండ స్వామి, బ్యాగరి వేణు, భూ హక్కు దారలు మంజుల, ఎల్లవ్వ, పుష్ప,లక్ష్మీ, బాబు, వేణు, రాజయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : వంటేరు



అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** మత్స్యకారుల సంక్షేమమే టిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన ముంపు గ్రామాలలో ఉన్న ముదిరాజ్ సంఘం, మున్సిపల్ పరిధిలోని ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నుండి ప్రజ్ఞాపూర్ మీదుగా గజ్వేల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సిఎం కెసిఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముదిరాజ్‌లు, గంగపుత్రులు, మత్స్యకారులకు రాష్ట్రంలో చెరువు కుంటలపై పూర్తి హక్కులు కల్పించారన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టుపై ముదిరాజ్‌లకు హక్కు కల్పించేవిధంగా సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ముదిరాజ్‌లను బిసి–డి నుండి బిసి–ఎలోకి మార్చాలని సిఎం కెసిఆర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌ల ఆత్మగౌరవ భవనం కోసం కోకాపేటలో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో పాటు రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. గజ్వేల్ శివారులో 2 ఎకరాల స్థలాన్ని కేటాయించి ముదిరాజ్ భవన నిర్మాణం కోసం రూ.2 కోట్లు విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్ కులస్తులను పట్టించుకున్న పాపాన పోలేదని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని కులాలకు సమాన ప్రాముఖ్యత కల్పించినట్లు తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు స్థానిక వైష్ణవి గార్డెన్‌లో సభ ఏర్పాటుచేసి వారి సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర లీగల్‌సెల్ నేత కొట్టాల యాదగిరిముది రాజ్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జగదీశ్‌ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, అక్కారం సత్తయ్య, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అశోక్, గుంటుకు మహేష్, బిసిసెల్ అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం నాయకులు గుంటుకు శ్రీనివాస్, నాచారం దేవస్థానం డైరెక్టర్ పడిగె రాజు, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గుంటుకు రాజు, గుంటుకు మహేష్, శ్రీరాం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



ర్యాలీ అనంతరం మాట్లాడుతున్న నాయకులు

**జిన్నారం, నవంబరు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జిన్నారంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని ముదిరాజన భవన్‌లో ముదిరాజ్‌ల జండాను ఆవిష్కరించారు. ముదిరాజ్‌ల భవన్ నుంచి గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయం వరకు ముదిరాజ్‌లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యాలయంలోని డిప్యూటీ తహసీల్దార్‌కు రాయిని చెరువుకు వెళ్లడానికి దారి లేక అవస్థలు పడాల్సి వస్తోందని, చెరువుకు నక్ష ప్రకారం సర్వే చేసి దారిని చూపించాలని ముదిరాజ్‌లు వినతి పత్రం అందచేశా రు. జిన్నారం, పోసానికుంట సర్వే నంబర్ 1015 విస్తీర్ణం 2.30 గుంటలు సర్వే చేసి హద్దులు చూపాలన్నారు. కుంటలో అక్రమ నిర్మాణాలు సాగు తున్నాయని ఆరోపించారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. కార్యక్రమంలోముదిరాజన జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జింకల శ్రీనివాస్ ముదిరాజ్, మండల సంఘం అధ్యక్షులు ఎన్ ఎనివాస్, మాజీ అధ్యక్షులు సుంకర బోయిన మహేష్, జిన్నారం మాజీ ఎంపిటిసి సభ్యులు పుట్టి భాస్కర్, మాజీ సొసైటీ చైర్మన్ మాణిక్యరావు, నాయకులు నీలం సత్యనారాయణ, మత్స్యశాఖ అధ్యక్షులు కావలి శేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, పట్నం శ్రీనివాస్, మాచునూరు వెంకటేశ్, గూడెం బిక్షపతి, దోమడుగు శంకర్, చుట్కుల వెంకటేష్, దోమడుగు రమేష్, ముని నర్సింలు, వీరబోయిన సాయి, కంచనపల్లి మల్లేశ్, ఆది ఎల్లయ్య, రమేష్, నూతల కంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### చౌటకూరులో..



చౌటకూరులో ముదిరాజ్ జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చౌటకూరు, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని సోమవారం ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో మత్స్య కారులు ఘనంగా జరుపుకున్నారు. చౌటకూరు పాటు సరాఫ్‌పల్లి, సింగూరు పెద్దారెడ్డిపేట, ముద్దిపేట, బస్వాపూర్, ముదిమాణిక్యం, పుల్కల్, మిన్‌పూర్, పోచారం, కోదూర్, ఇసోజిపేట, లక్ష్మీ సాగర్ తదితర గ్రామా ల్లో ముదిరాజ్‌లు ముదిరాజ్ జండాను ఆవిష్కరించారు. గ్రామ శివారులోని చెరువు గట్టుపై ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా ఆనందోత్స వాల మధ్య జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షులు వెంకటేశం, కార్యదర్శి మల్లేశం, గ్రామ ఉప సర్పంచ్ ఆంజనే యులు, మధు, బి శ్రీనివాస్, క్రిష్ణ, బి రాజు, రవికుమార్, మల్లేశం, ఆంజనేయులు, ముదిరాజ్ మహాసభ కన్వీ నర్ జెల్లా మహేశ్‌బాబు, సరాఫ్‌పల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నిజాంపురం వెం కటేశం, మత్స్యకారులు పాల్గొన్నారు.



పటాన్‌చెరువు చేరుకున్న జీపు యాత్ర దృశ్యం

## విద్యారంగ ప్రైవేటీకరణను విరమించుకోవాలి

**టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి**

**పటాన్‌చెరువు, నవంబరు 21, ప్రభాతవార్త:** విద్యారంగాన్ని ప్రయివేటికరణ చేసే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. నెప్–2020ని, అసంబద్ధమైన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జీపు యాత్రను నిర్వహించారు. జాపు యాత్ర జిల్లాలోని పటాన్‌చెరువు మండలానికి చేరుకున్న సందర్బంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానం 20–20ని వెంటనే రద్దు చేయాలన్నారు. సిపిఎస్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సూచించారు. పాతపెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేద పిల్లలను చదువుకు దూరం చేసే యోచన సరికాదని హితువు పలికారు. కొత్త ఎడ్యూకేషన్ పాలసీ 20–20ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, జిల్లా కార్యదర్శులు జ్ఞాన మంజురి, బి అరుణశ్రీ, బి సాయి తేజ, కృష్ణంరాజు, చందర్ రాథోడ్, జిల్లా కోశాధికారి పి శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షులు ఏసుపాదం, ప్రధాన కార్యదర్శి జి ప్రభాకర్, బాధ్యులు సుభాష్, లక్ష్మయ్య, గీతబాయ్, జవేరియా, జానకి, సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్య, జ్యోతి, మాధవి, దేవేందర్, జగన్మోహన్, సింహాచలం, రాజేందర్ కోర్, సుచరిత పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు చేయాలి

**టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు**

**సదాశివపేట, నవంబర్ 21, ప్రభాతవార్త:** సదాశివపేట మండల మహాసభ సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్బంగా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని, పాత పెన్షన్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకోచ్చిన నూతన విద్యా విధానం 20 20ని వెంటనే రద్దు చేయాలని, కొత్త పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ పాలసీ వల్ల విద్యారంగం పూర్తిగా కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కార్పోరేటికరణ, కాషాయికరణ కాబోయే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల దేశ ప్రజలందరు నూతన విద్యా విధానం 20 20ని రద్దు చేయడానికి డిమాండ్ చేస్తూన్నారని, స్కూల్ టీచర్స్ అఫ్ ఇండియా(ఎస్‌టిఎఫ్) అధ్వర్యంలో మూడు దశల పోరాట కార్యక్రమం తీసుకురావడం జరిగిందని మొదటి దశ ఉపాధ్యాయుల కోటి సంతకాల సేకరణ పూర్తయి, రెండవ దశ దేశ ప్రచార యాత్రలు సోమవారం నుండి ప్రారంభం అయ్యాయని సంగారెడ్డి జిల్లాలో సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు జరిగే ప్రచార యాత్రను ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సదాశివపేట మండల అధ్యక్షులు కేశవరావు, ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు శంకర్, పట్టణ అధ్యక్షులు బలరాం, కార్యదర్శి పర్లాల్ నాయకులు ప్రకాష్‌రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎంపిపి భాగ్యలక్ష్మీరెడ్డి

## వైద్య పరికరాలను కొనుగోలు చేయాలి : ఎంపిపి

**మెదక్, నవంబర్ 21, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆసుపత్రికి అందించే నిధులతో వైద్య పరికరాలను కొనుగోలు చేయాలని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి సూచించారు. సోమవారం చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్యశాల సలహా సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వైద్యశాలలో పలుచోట్ల గోడలు నిర్మిం చాలని, డోర్‌లను ఏర్పాటు చేయాలని, ఇన్వర్టర్, వైద్యపరికరాలు కొను గోలు చేయాలని వైద్యాధికారి శ్రావణి తెలుపగా నిధుల కేటాయింపునకు ఎంపీపీ ఆమోదం తెలిపారు. మండల వ్యాప్తంగా గవ్వలపల్లి, సూరారం, కొర్విపల్లి, మదూర్ గ్రామాలలో ఉప వైద్య కేంద్రాలు మంజూరయ్యాయని, గవ్వలపల్లిలో ఆయుర్వేద వైద్యురాలు రాగా మిగిలిన చోట్ల స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉన్నట్లు శ్రావణి తెలిపారు. పిహెచ్‌సీ ఆరోగ్య అధికారి యాదగిరి, రాజేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పోతంశెట్టిపల్లిలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్ 21 ప్రభాతవార్త:** మండలపరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలో సోమవారం ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువత అధ్యక్షులు కాసాని వీరేష్‌ముదిరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మెదక్ మండలంలోని జానకంపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశం, జెండావిష్కరణకు పోతంశెట్టపల్లి, వెంకటాపూర్ గ్రామాల నుండి 150 బైక్‌లతో భారీ ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుల్లబోయిన పోచయ్య ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, గ్రామ సర్పంచి గడ్డమీది నాగరాణి నర్సింలు ముదిరాజ్, యూత్ నాయకులు పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, గడ్డమీది మహేష్ ముదిరాజ్, గడ్డమీది బ్రహ్మం ముదిరాజ్, గడ్డమీది శ్రీనివాస్ ముదిరాజ్, రాములు, లక్ష్మయ్య, పోచయ్యం, ఎల్లం, సిద్ధు, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్ ముదిరాజ్ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలకు చేరుకున్న సైకిల్ యాత్ర



ఏడుపాయలకు చేరుకున్న గౌరీ శంకర్ సైకిల్ యాత్ర

**పాపన్నపేట, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని సంకల్పంతో నిర్వహిస్తున్న సైకిల్‌యాత్ర సోమవారం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి చేరుకుంది. పొన్నాల గౌరీశంకర్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మంచి సంకల్పంతో నిర్వహిస్తున్న సైకిల్ యాత్రను ప్రజలు ఘనంగా స్వాగతంపలికారు. ఈ సందర్భంగా గౌరీశంకర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత వైద్యం, విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్య, వైద్యంతో దేశం అభివృద్ధి చెందడంతోపాటు సుభిక్షంగా ఉండే ఆస్కారం ఉంటుందన్నారు. మెదక్, రామాయంపేట పట్టణాల మీదుగా అక్షర స్వరూపిణి కొలువున్న బాసర క్షేత్రానికి వెళ్లనున్నట్లు గౌరీశంకర్ వెల్లడించారు.

## రామాయంపేట మున్సిపల్ కమిషనర్‌గా యాదగిరి

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 21, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపల్ కమిషనర్‌గా బి.యాదగిరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీ నుండి ఇక్కడికి ఆయన బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని, అందరికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇందుకు పట్టణ ప్రజలు, మున్సిపల్ పాలకవర్గం తనకు సహకారం అందించాలన్నారు. కాగా ఇది వరకు ఇక్కడ పనిచేసిన శ్రీనివాసన్ బదిలీకాగా ఎంపిడివో ఉమాదేవి ఇంచార్జి కమీషనర్‌గా నిన్నటివరకు విధులు నిర్వహించారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

**పాప్నపేట, నవంబరు 21, ప్రభాతవార్త:** మత్స్యకారుల దినోత్సవాన్ని సోమవారం పాపన్నపేటతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. దినోత్సవాన్ని పురస్కరించుకుని సంఘం నాయకులు ఆయా గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య,బి.మాణయ్య,చంద్రయ్య, నర్సింలు, ఎల్లాపూర్ సత్యానారాయణ, బుడిమే సత్యానారాయణ పాల్గొన్నారు

## బిసి-ఎ గ్రూప్ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాచమల్ల ఎల్లేశ్

**జగదేవ్‌పూర్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** రాష్ట్రంలోని బిసి-ఎ గ్రూప్ పరిరక్షణసమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జగదేవ్‌పూర్ మండలం అలిరాజపేట గ్రామానికి చెందిన రాచమల్ల ఎల్లేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం హైద్రాబాద్‌లోని బిసి సాధికారత భవన్‌లో బిసి-ఎ గ్రూపు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రాష్ట్ర బిసి-ఎ గ్రూప్ పరిరక్షణ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికచేసి నియామకపత్రం అందజేసినట్లు వివరించారు. ముదిరాజ్‌లను బిసి-ఎ గ్రూపులో చేర్చితే ప్రస్తుతం బిసి-ఎలో ఉన్న 56 ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని, ఆనాదిగా బిసి-ఎ కులాలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, ఉద్యోగ, ఉపాధా అవకాశాల్లో, చట్ట సభల్లో ఈ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం ముదిరాజ్‌లను బిసి-ఎలో కలుపవద్దని అన్నారు. ముదిరాజ్‌లను అభివృద్ధి చేయాలనుకుంటే వారి వెనుకబాటుతనానికి కారణమైన మౌలిక అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, ఉపాధ్యక్షుడు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి రాజశేఖర్, భాస్కర్, రాచమల్ల శ్రీనివాస్, ఎడపల్లి వెంకటయ్య, రాచకొండ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కొమ్మాట సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



ఎల్లేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న దృశ్యం

# పోడు రైతుల పక్షాన పోరాడతాం

### ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్

**కొల్చారం, నవంబర్ 21 ప్రభాతవార్త:** హక్కు పత్రం మంజూరుచేసేవరకు పోడు రైతుల పక్షాన పోరాడతామని ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, సొసైటీచైర్మన్ నాగురి మనోహర్ అన్నారు. కొల్చారం గ్రామంలో ఫారెస్ట్ అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోడు భూముల గ్రామసభను రైతులు బహిష్కరించి అధికారులను వెనక్కి పంపారు. ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం పోడు భూముల రైతులకు శాపంగా మారుతుంది. ఫారెస్ట్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి నయా నిజాంలా వ్యవహరిస్తూ పోడు రైతులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. కొల్చారం గ్రామ పంచాయతీలో సర్పంచి కరెంటు ఉమ అధ్యక్షతన పోడు భూముల గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామంలో మొత్తం 98 మంది రైతులు పోడు భూములు సాగు చేస్తుండగా, 32 మంది రైతులు మాత్రమే అర్హులని ఫారెస్ట్ అధకారులు ప్రకటించడంతో రైతులు ఆందోళనకు దిగారు. 98 మంది రైతులతో పాటు దరఖాస్తుచేయని మరికొంత మంది రైతులు ఉన్నారని, భూమిని సాగు చేస్తున్న ప్రతి రైతుకు హక్కుపత్రాలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తూ గ్రామసభను బహిష్కరించారు. అలాగే గ్రామ శివారులో రైతుల సౌలభ్యం కోసం గతంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేసి రూ. 40 లక్షలు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం చేశారు. అయితే ఫారెస్ట్ అధికారులు రోడ్డును ధ్వంసం చేసి ఆధీనంలోకి తీసుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్, సొసైటీ డైరెక్టర్ దోమకొండ దేవదాసు, పాల్వంచ రామకృష్ణాగౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేఖర్, మనోహర్ మాట్లాడుతూ పోడు భూముల్లో రైతులు పంటలు సాగు చేయకుండా అడ్డుకుంది ఫారెస్ట్ అధికారులేనని, ఇప్పుడు మళ్లీ వారే భూములు సర్వే చేసి పంటలు సాగు చేయడం లేదు, బీడు భూములు ఉన్నాయని పై అధికారులకు నివేదికలు సమర్పించడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణవేణి, ఎంపీటీసీ పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్, కారోబార్ వడ్ల ప్రభాకర్, ఉప సర్పంచి నింగోళ్ల చెన్నయ్య, గ్రామ కార్యదర్శి అంజయ్య, దోమకొండ సత్యనారాయణ, బండి శ్రీనివాస్, రైతులు చిన్న రాములు, నీరుడి వెంకటేశం, పిల్లి కృష్ణ, అంజం, దొంకరెన దుర్గయ్య, గొల్ల కిష్టయ్య, మహమ్మద్, గంగసాని మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.





పోడు భూములపై గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగదేవ్‌పూర్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో సోమవారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, యూత్ అధ్యక్షుడు హేమసురేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల పరిధిలోని చాట్లపల్లి, అంతాయగూడ, బిజివెంకటాపూర్, మునిగడప తదితర గ్రామాల్లో ముదిరాజ్ యువకులు పెద్దఎత్తున బైక్‌లపై ర్యాలీగా మండల కేంద్రానికి చేరుకొని ఎల్లమ్మ ఆలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు పెద్దఎత్తున ముదిరాజ్ నాయకులు ముదిరాజ్‌ల ఐక్యత వర్ధిల్లాలి, జై ముదిరాజ్, జైజై ముదిరాజ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాగుల రాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం రాజు, హేమ సురేష్ మాట్లాడుతూ గ్రామగ్రామాన ముదిరాజ్‌లు హక్కుల సాధనకై ఏకమవుతున్నామని, జగదేవ్‌పూర్ మండలం నుంచి ముదిరాజ్‌లు ఏకతాటిపై ఉంటూ హక్కుల సాధనకై ఉద్యమిస్తామన్నారు. ముదిరాజ్‌లు జనాభాలో అధిక శాతం ఉన్నారని, ముదిరాజ్‌లకు రాజకీయ రంగంలో ఎక్కువ స్థానాలను కేటాయించి ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రతి ఒక్క పార్టీ కృషి చేయాలన్నారు. మున్ముందు గ్రామాల్లో పెద్దఎత్తున ముదిరాజ్ సభను నిర్వహించి ముదిరాజ్‌లు అందరిని ఏకం చేస్తామని అన్నారు. ముదిరాజ్‌లకు రాబోయే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు కొన్నె జయమ్మ, ముఖ్య సలహాదారులు రాగుల బలరాం, మండల కమిటీ ఉపాధ్యక్షుడు రొయ్యల కర్నాకర్, నాయకులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శులు అన్నబోయిన లక్ష్మణ్, నర్ర సుదర్శన్, యూత్ ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, పరమేశ్వర్‌ముదిరాజ్, నాయకులు బరిగె నర్సింలు, దాసు, రవి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు లింగాల బిక్షపతి, శ్రీపతిరాజేశ్వరిరవి, దండు లావణ్యమల్లేశం, నీల మంజులరమేష్, కనకలక్ష్మిచంద్రం, బరిగె బిక్షపతి, బరిగె కనకయ్య, శ్రీను, అంజయ్య, లింగాల చంద్రం తదితరులు పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్‌లో ముదిరాజ్ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

## రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త:** రైతుల శ్రేయస్కరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్‌హాల్లో డిప్లమోఇన్ అగ్రికల్చర్, "ఎక్స్టెన్షన్‌ఫర్ ఇన్పుట్ సర్వీసేస్" లో శిక్షణ పూర్తి చేసుకున్న డీలర్స్‌ను కలెక్టర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ డీలర్లు రైతులకు శ్రేయస్సు కరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. డీలర్లు ముందుగా తాము శిక్షణ పొందిన విషయాలను తమపంటల సాగుపై ఆయా పద్దతులు పాటించి మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుకుల మంచి విత్తనాలు ఎరవులు పంట మార్పిడిపై సలహాలు ఇవ్వాలని వరి వెదజల్లే పద్ధతి, భూసాంద్రత మేరకు ఎరువులు ఏమోతాదులో వాడలి, పంట సాగులో మంచి పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. అధునాతన పద్ధతుల్ని అవలంభించేలా, వ్యవసాయ రంగంలో నూతన టెన్నాలజీని అందిపుచ్చుకునేలా ప్రోత్సహించాలన్నారరు. మంచి ఉత్పత్తులకు దిశా నిర్దేశం చేయాలని కలెక్టర్ సూచించారు. మోడల్ ప్లాట్ డెవలప్ చేసి దానిని పదిమంది అమలు చేసేలా మంచి ఇన్పుట్స్ ఇవ్వాలని డీటర్లకు సూచించారు. కార్యక్రమంలో జిలాన లవ్వవసాయ శాఖ జెడి నరసింహారావు, ఏడీఏలు, శిక్షణ పొందిన డీటర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**నర్సాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** గతనెల 20వ తేదీన నర్సాపూర్‌లోని విష్ణు ఉన్నత పాఠశాలలో మన సాంస్కృతి టీవీ ఛానల్ ఆధ్వర్యంలో హిందీ, తెలుగు భాషల పట్ల నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మీర్జా బేగ్ అనే విద్యార్థి హిందీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం నిలిచింది. వీరికి ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పర్యటక చైర్మన్ ఉప్పలపు శ్రీనివాస్ గుప్తా, ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ సముద్రాల వేణుగోపాల్‌చారి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులు, సర్టిఫికెట్లు అందుకున్నారు. పాఠశాలను రాష్ట్ర, జిల్లా స్థాయిలో పేరు, ప్రతిష్టలు సంపాదించి పెట్టినందుకు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కానుకుంట రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ. 30 వేలు విరాళం

**గుమ్మడిదల, నవంబర్ 21, ప్రభాతవార్త:** సోమవారం గుమ్మడిదల గ్రామ పంచాయతీలో జెడ్పిటీసీ కుమార్‌గౌడ్, కానుకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ. 30 వేలను విరాళంగా నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాల పునర్నిర్మాణం శిథిలవ్యవస్థలో ఉన్న వాటిని నిర్మించడం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్, మొగులయ్య వార్డు నెంబర్లు ఎంపిటీసీ పద్మ, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**బొంరాస్‌పేట, నవంబర్ 21 ప్రభాతవార్త :** ధాన్యంకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే మద్దతు ధర లభిస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని హేమీబాయి, మహేందర్‌రెడ్డి, టీటీ రామునాయక్,యాదగిరి అన్నారు. బొంరాస్‌పేట్ మండల పరిధిలోని నాందార్‌పూర్,ఏర్పుమళ్ళ గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఏ గ్రేడ్‌కు రూ. 2060, బి గ్రేడ్ ధాన్యంకు రూ. 2040 మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వార రైతులకు అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రంకు రైతులు ధాన్యంను తీసుకువచేటప్పుడు సరైన తేమశాతం ఉండేవిధంగా చూసుకోవాలని ఎంపిటీసి వెంకటమ్మ, సర్పంచ్ పార్వతమ్మ, వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లప్ప, మై హిపాల్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్,కృష్ణ,రైతులు,ఐకేపి సిబ్బంది, మహిళాలు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాంబండలో వైభవంగా లక్ష బిల్వార్చన

**కుల్కచర్ల నవంబర్ 21,ప్రభాతవార్త :** మండల సమీపంలోని బండవె ల్కిచర్ల శ్రీపాంబండ రామలింగేశ్వర ఆలయంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది కార్యనిర్వహణాదికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మూల విరాట్టును అలంకరించిన అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన లక్ష్య బిల్వార్చన పూజా కార్యక్రమంలో భక్తులతోపాటు డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆలయ సిబ్బంది డిసిసిబి చైర్మన్‌ను ఘనంగా సన్మా నించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహన అదికారి సుదాకర్,చైర్మన్ రాములు,కమిటి సబ్యులు,దేవాలయ అర్చ కులు,వివిధ గ్రామాల భగవత్ బందువులు,భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 'ప్రతి సోమవారం-వార్డు పర్యటన'

### సమస్యల స్వీకరణ - పరిష్కారదిశగా చర్యలు
### మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 21, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం-ఒక వార్డు పర్యటన కార్యక్రమం నాలుగవ సోమవారం కొనసాగింది. పాలకవర్గం అంతా కలిసి పట్టణంలోని 12వ వార్డులో పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను అధికారులు నోట్ చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చైర్మెన్ జితేందర్‌గౌడ్ తెలిపారు. వార్డు పరిధిలో ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను స్వీకరించారు. ప్రతి సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో తీరుస్తామని, సమస్యల స్వీకరణ పూర్తిచేసిన తర్వాత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో పనితీరు మెరుగుపరచుటకుగాను సత్వర చర్యలు చేపడతామన్నారు. మున్సిపాలిటీకి మంజూరు కాబడిన నిధులను బట్టి ఏ సమస్య అత్యవసరమో, ఏసమస్య తర్వాత చేయాలో పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్దతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. అందుకు అన్ని వార్డుల కౌన్సిలర్‌లతో పాటు, పట్టణ ప్రజలుకూడా తమకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, కమిషనర్ బి.యాదగిరి, పాక్స్ చైర్మన్ బాదె చంద్రం, కౌన్సిలర్‌లు సరాఫ్ సౌభాగ్య, బొర్ర అనిల్‌కుమార్, దేమె యాదగిరి, గజవాడ నాగరాజు, చిలుక గంగాధర్, సుందర్ సింగ్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సాయిరాంరెడ్డి, నాయకులు దేవుని రాజు, చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్, మల్యాల కిషన్, చంద్రపు కొండల్‌రెడ్డి, తో పాటు మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్‌లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వార్డు ప్రజలు, పలువురు పాల్గొన్నారు.



12వ వార్డులో సమస్యలను పరిశీలిస్తున్న చైర్మెన్ జితేందర్‌గౌడ్, పాలకవర్గం సభ్యులు, అధికారులు

## పార్టీల పోరులోకి కుల సంఘాన్ని లాగొద్దు

### -మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి హనుమంతరావు

**శివ్వంపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్నూరు కాపులు అన్ని పార్టీలలో వారి వారిస్థాయిలో పదవుల్లో కొనసాగుతున్నారని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి హనుమంత రావు సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ పేర్కొన్నారు. రాజకీయ పోరులోకి మున్నూరు కాపు కుల సంఘాన్ని లాగవద్దని హితవు పలికారు. రాజ కీయ నాయకులు పార్టీ అధిష్టానం ఆదేశాలతో వారి సిద్ధాంతాలు, కట్టుబాట్లపై పనిచేస్తున్నారన్నారు. ఇటువంటి రాజకీయ నేపథ్యంలోనే వ్యక్తిగత దాడులు, ప్రతిదాడులు, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసు కుంటున్నారని ఆయన తెలిపారు. రాజకీయ అంశాలకు, వివాదాలకు కులాలను కుంపటిగా మార్చడం సభ్య సమాజం హర్షించదని ఆయన హితవు పలికారు. ఇది ఎవరికీ మంచి పద్ధతి కాదని, సమాజంలో మన పాత్ర గౌరవ ప్రదమైందిన కల్లూరి హనుమంతరావు అన్నారు. దీనిని కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కుల దాడిగా చిత్రీకరించడం తీవ్రంగా తాము ఖండిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో అన్ని కులాలు సఖ్యతతో ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో మనుగడ సాగించాలని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, సర్పంచి నుండి జిల్లా స్థాయి చైర్మన్‌ల దాకా, కార్పోరేషన్ చైర్మన్‌ల దాకా ఎంతో మందికి పదవులు కట్టబెట్టారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులు మనోభావాలు దెబ్బ తీయడం ఒక రాజకీయ పార్టీకే మున్నూరు కాపులు కొమ్ము కాస్తున్నట్లు దేవయ్య వత్తాసు పలకడం ఒక కుల సంఘ నాయకుని లక్షణం కాదని కల్లూరి హనుమంతరావు అన్నారు.

## పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎంపిపి

**మనోహరాబాద్, నవంబర్ 21 ప్రభాతవార్త:** పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎంపిపి పురం నవనీత రవి అన్నారు. చెట్ల గౌరారం గ్రామానికి చెందిన శాంతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంది. దీంతో ఆమె సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఆమెకు సీఎం సహాయనిధి నుండి రూ.48 వేల చెక్కును సోమవారం కాళ్లకల్‌లో అందజేశారు. కార్యక్రమంలో మనోహరాబాద్ వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచి నర్సయ్య, నాయకులు పురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శివాలింగానికి కార్తీక మాసం ప్రత్యేక పూజలు

**కొల్చారం, నవంబర్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని చివరి సోమవారం కావడంతో గ్రామానికి చెందిన పట్లోరి అశోక్, నాగరాణి దంపతులచే మురళీ పంతులు ఆధ్వర్యంలో శివలింగానికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం, గణపతి పూజ, గౌరీపూజ, అర్చనలు నిర్వహించారు. అలాగే హనుమాన్ విగ్రహానికి చందనం పెట్టించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో భక్తులు పద్మ, సలోచన, రుకాంబాయి, అక్షయ, అశోక్, నాగరాణి తదితరులు ఉన్నారు.

**వీరభద్ర స్వామి ఆలయంలో...**

మండల కేంద్రమైన కొల్చారంలోని వీరభద్రస్వామి ఆలయంలో చివరి కార్తీక సోమవారం కావడంతో సాయంత్రం భద్రకాళి సమేత వీరభ్రద స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకాశ దీపారాధన కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో 10 వేల దీపాలను వెలిగించారు. .

## పెరటి కోళ్ల యూనిట్లకు దరఖాస్తు చేసుకోవాలి

**కొల్చారం, నవంబర్ 21 ప్రభాతవార్త:** పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలానికి 20 యూనిట్లు (ఎస్సీ-3, ఎస్టీ-2, ఇతరులు-15) మంజూరయ్యాయని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి కామాటి లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డిస్ట్రిక్ వెటర్నరీ అండ్ హస్బండరీ ఆఫీసర్, మెదక్ పేరుపై 600 రూపాయల డీడీ సమర్పించాలన్నారు. ఆధార్ కార్డ్, ఫోటో, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్, కుల ధృవీకరణ పత్రం, జాబ్ కార్డ్ పత్రాలతో ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 21, ప్రభాతవార్త :**



విద్యార్థులకు సైన్స్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

రామాయంపేట మండల పరిధిలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు సోమవారం నిర్వహించారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని 8,9,10 తరగతుల విద్యార్థులకోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చడానికి, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయడానికి ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఝాన్సీ లింగాపూర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వెంకటేశం, సుదర్శన్, సౌజన్య మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా మండలస్థాయిలో అందరికీ నిర్వహించే పరీక్ష నేడు మంగళవారం నాడు రామాయంపేట ప్రభుత్వ హైస్కూల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**మర్కుక్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని జశ్విత్‌సాయి జన్మదినం సందర్భంగా 220 మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన నోటుబుక్స్, పెన్నులను సోమవారం స్థానిక సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్‌రాధాకృష్ణల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలకు దాతల సహకారంతో మరింత ముందుకు సాగుతున్నామని, మాపై నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మా విద్యార్థులకు విద్యను బోధిస్తున్నామని, అదే రీతిలో మంచి ఫలితాలు మా పిల్లలు రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మా పాఠశాలకు సహకరించిన దాతలు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విద్యాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దుద్దెడ రాములుగౌడ్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు రాంచంద్రం, స్టార్ యూత్ సభ్యులు రాము, సురేష్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాక్సిస్ ఏటిఎం ధ్వంసం

**దుబ్బాక, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఆదివారం రాత్రి వేలలో గుర్తు తెలియని దొంగలు యాక్సిస్ ఏటీఎంలో చొరబడి మిషన్‌ని ధ్వంసం చేసిన సంఘటన దుబ్బాక పట్టణంలో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం స్థానికులు ధ్వంసమైన ఏటీఎంని చూసి పోలీసులకు సమాచారం అందిం చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ధ్వంసమైన ఏటీఎంని పరిశీ లించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.



ధ్వంసమైన ఏటీఎం మిషన్



మాట్లాడుతున్న మత్స్యకారులు

## మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపండి

**హుస్నాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల కుటుబాల్లో వెలుగులు నింపాలని తమన బిసి డి నుండి ఏగ్రూప్‌లోకి మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నబోయిన శ్రీనివాస్, పెండెల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రిలే దీక్షలకు బిజెపి సంఘీభావం



న్యాయవాదుల రిలే దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న బిజెపి నేతలు

**గజ్వేల్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** పట్టణంలో అదనపు జిల్లా కోర్టు మంజూరుకు నాలుగు రోజుల నుంచి గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధి ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గజ్వేల్ మున్సిఫ్ కోర్టు ప్రాంగణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు యెల్లు రాంరెడ్డి, దరం గురువారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్‌లు న్యాయవాదులకు సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో అదనపు జిల్లా కోర్టు లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే అదనపుకోర్టును నూతనంగా నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు బాలముకుందరెడ్డి, హరిశంకర్, గడీల శ్రీనివాస్, కాళిప్రసాద్, హరికృష్ణ, ఎన్నెల్లి స్వామి, నర్సింలు, సుదర్శన్, నరేష్‌చారి, అబ్దుల్, గఫర్, ఎల్లం రాజు, రామకృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్లె రమేష్, నత్తి శివకుమార్, పంజాల అశోక్‌గౌడ్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై శిక్షణ శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



మొగ్గం వర్క్ శిక్షణ ప్రారంభంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

**చిన్నకోడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:** మండలపరిధిలోని రామంచ గ్రామంలో మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై శిక్షణ శిబిరం సోమవారం సర్పంచ్ హరిపూరి సంతోషి, ఎంపిటిసి వెంకటలక్ష్మిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐడియల్ రూరల్ డెవలఫ్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేసిన శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజలింగం, సెర్ప్ సీసీ కొమురయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సీఏ పద్మ, మాస్టర్ ట్రైనర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.
21జీజేఎల్6: జశ్వంత్‌రెడ్డితో ఐఎన్‌టియుసి నేతలు

## మాదాడి జశ్వంత్‌రెడ్డిని కలిసిన ఐఎన్‌టియుసి నాయకులు



జశ్వంత్‌రెడ్డితో ఐఎన్‌టియుసి నేతలు

**గజ్వేల్, నవంబర్ 21(ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఐఎన్‌టియుసి ఇన్‌ఛార్జిగా వీరబోయిన గోవర్ధన్, నియోజకవర్గ అధ్యక్షునిగా ఏషం నాగరాజులు నియామకం అయ్యారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి గెలిగేట్ సభ్యులు మాదాడి జశ్వంత్ రెడ్డిని తన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ ఐఎన్‌టియుసిని బలోపేతం చేయాలన్నారు. పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న వారికి గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందన్నారు. నంతరం నాగరాజు, గోవర్ధన్‌లు మాట్లాడుతూ ఐఎన్‌టియుసిలో సముచిత స్థానంలో పదవులు వచ్చినందుకు జశ్వంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ విజయ్, కాంగ్రెస్ నాయకులు నర్సంపల్లి నాగరాజు, కృష్ణారెడ్డి, రఘుపతి, నరేందర్, దేవేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి జరగాలని మృత్యుంజయ యజ్ఞం

### శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి

**సిద్దిపేట రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డు వేములవాడ కమాన్ ఎదురుగల మైదానంలో శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం క్రమంలో భాగంగా సోమవారం అమృత పాశుపతస్త్ర, మృత్యుంజయ హోమములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద మాట్లాడుతూ గతంలో ప్రపంచాన్ని కకావికలను చేసిన కరోనా మళ్లి రాకుండా ఊష్ణ తాపాలుతగ్గి ప్రపంచం సుభిక్షంగా ఉండాలన్నారు. ప్రజలందరూ అయురారోగ్యాలతో ఉండాలని విశ్వశాంతి జరగాలని మృత్యుంజయ యజ్ఞం చేయడం జరిగిందన్నారు. అనంతరం 5 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సహస్ర జ్యోతిర్లింగార్చన కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న భక్తులు



చంద్లాపూర్‌లో ముదిరాజ్ జెండాను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు



తొగుటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ముదిరాజ్‌లు



కొమురవెల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ నాయకులు

# ఘనంగా ముదిరాజ్‌ల జెండా పండుగ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ముదిరాజ్‌లు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి ముదిరాజ్ జెండాలను ఆవిష్కరించారు. దీంతో గ్రామ గ్రామాన ముదిరాజ్ జెండాలు రెపరెపలాడాయి.

**తొగుటలో...**
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతోపాటు అయా గ్రామాల్లో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అదేశాల మేరకు జెండాలను అవిష్కరించినట్లు తెలిపారు. టిఆర్ఎస్ ముదిరాజ్‌ల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. ముదిరాజ్‌లు రాజకీయ రంగంలో రాణించాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, జర్నలిస్టు సాయికుమార్, స్వామి, కనకయ్య, నాగేష్, కొంగరి నర్సింలు, పిట్ల వెంకటేశం, నారాయణ, స్వామి, వెంకటేశం, శ్రీనివాస్, సత్తయ్య పాల్గొన్నారు.

**మల్లన్నసాగర్‌లో చేపలు పట్టుకునే హక్కు ముదిరాజ్‌లకు కల్పించాలి**

మల్లన్న సాగర్‌లో చేపలు పట్టుకునే హక్కు ముదిరాజ్‌లకు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవం సందర్భంగా ముంపు గ్రామ ముదిరాజ్‌లు గజ్వేల్ పట్టణానికి బైక్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రంగనాయకసాగర్‌లో ముదిరాజ్‌లకు చేపలు పట్టుకునే హక్కును ప్రభుత్వం కల్పిస్తూ విడుదల చేసినట్లుగానే మల్లన్నసాగర్‌లో చేపలు పట్టుకునే హక్కును కల్పించాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**
రాష్ట్రంలో మత్స్యకారులకు సీఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి తుపాకుల బాల్‌రంగం అన్నారు. సోమవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వివిధగ్రామాల్లో ముదిరాజ్ జెండాలను అవిష్కరించారు. అనంతరం నంగునూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. మత్స్య సంపద వలన రాష్ట్రంలోని లక్షలాదిమంది లబ్ధిదపొందుతున్నారని తెలిపారు. 18 యేండ్లు నిండిన ప్రతి మత్స్యకార్మికునికి సభ్యత్వం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగాఉందన్నారు. జీవో నంబరు 4 ద్వారా మత్స్యకారులకు లబ్ది చేరుతుందన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, టిఆర్ఎస్ శ్రేణులు జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేష్‌గౌడ్ చౌడుచర్ల జయపాల్‌రెడ్డి, కోల మహేందర్‌గౌడ్, అనగోని లింగంగౌడ్, ధర్మ, బర్ల మల్లికార్జున్, రాజయ్య, సొప్పరి సాయిలు, పిల్లి నారాయణ, గట్టు శ్రీనివాస్, స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**
ప్రపంచ మత్స్యకారుల, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అవిర్భావ దినోత్సవం సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో ముదిరాజ్‌లు పెద్దమ్మ దేవాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు చింతకింది ప్రభాకర్ ముదిరాజ్ జెండాను అవిష్కరించారు. ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు జంగిటి శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, దత్తు, పర్శ రాములు మాట్లాడుతూ ప్రతి ముదిరాజ్ బిడ్డ హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు చెరుకు పెద్దులు, ఇట్టబోయిన బాలపోషయ్య, కోరమేన అ ంజయ్య, సుధాకర్, చెరుకు శ్రీకాంత్, ఇట్టబోయిన శేఖర్, కొండెంగలకుంట దేవయ్య, దొంతరబోయిన శ్రీనివాస్, కోరమేన శ్రీనివాస్, పరుకపల్లి ప్రసాద్, కోరమేన యాదగిరి, గుడిపల్లి వికాస్, రెడ్డమేన స్వామి, కొత్త బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పరిధిలోని చంద్లాపూర్‌లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని ముదిరాజ్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. జెండా పండుగ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటీ రాధాక ృష్ణశర్మ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ రవిగౌడ్, ఎంపిటిసి దుర్గారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బిక్షపతి, ఎఎంసి మాజీ డైరెక్టర్ చంద్రమౌళి గౌడ్, మాజీ సర్పంచ్ భద్రయ్య, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు అక్కరవేణి పోచయ్య అధ్వర్యంలో మండలంలోని అయా గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యులు ర్యాలీలు నిర్వహించి పెద్దమ్మతల్లి అలయ అవరణలో ముదిరాజ్ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొండయ్య, పలు గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**
ప్రపంచ మత్స్యకారుల, ముదిరాజ్ మహాసభ అవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్, కాసాని జ్ఞానేశ్వర్ అదేశాల మేరకు కొమురవెల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గీస భిక్షపతి, కొమురవెల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి కిష్టయ్య అధ్వర్యంలో ముదిరాజ్ జెండాను అవిష్కరించారు. అనంతరం బిక్షపతి, కిష్టయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం ఉన్న ముదిరాజ్‌లకు చట్టసభల్లో అవకాశం కల్పించాలన్నారు. బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలన్నారు. చదువుల్లో ముదిరాజ్‌లు మంచి ప్రతిభ కనబరిచిన గుర్తింపులేకుండా పోతుందన్నారు. ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో అన్నెబోయిన రవీందర్, గొల్లపల్లి అంజనేయులు, చిక్కుడు కనకయ ్య, సార్ల కిష్టయ్య, స్వామి, సురేష్, గణేష్, శీను, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**
**మర్కుక్, నవంబర్ 21 (ప్రభాతవార్త):**
ప్రపంచ మత్స్యకార దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో సోమవారం ముదిరాజ్ జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం నాయకులు, నాచారం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు అందరూ ఐకమత్యంతో ఉంటూ రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలన్నారు. రాబోయేరోజుల్లో ముదిరాజ్‌లకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఐక్యమత్యంగా ఉంటేనే మన హక్కుల సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ సత్యనారాయణ, పుట్ట ఆంజనేయులు, లింగ భాస్కర్, తీగుళ్ళ స్వామి, లింగం, సర్పంచ్‌లు అరుణనర్సింలు, నాయకులు దండు సత్తయ్య, పుట్ట రమేష్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



నంగునూర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



మర్కుక్‌లో ముదిరాజ్ జెండా ఆవిష్కరిస్తున్న కొట్టాల యాదగిరి



అంగన్ వాడీ కేంద్రంలో కోడి గుడ్లు పంపిణీ చేస్తున్న కాటం శోభరఘురామ్

## ఆరోగ్య తెలంగాణ కోసం మంత్రి కృషి

### కౌన్సిలర్ కాటం శోభరఘురామ్

**సిద్దిపేట రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ దిశగా మంత్రి హరీష్‌రావు కృషి చేస్తున్నారని 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అన్నారు. పట్టణంలోని మోహినపుర 42వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రం 4లో సోమవారం అన్నప్రాసన, పిల్లల పెరుగుదల పర్యవేక్షణపై అవగాహన కల్పించారు. పిల్లలకు చిన్న వయస్సులో నిమోనియా వచ్చే అవకాశం ఉందని..తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు, గుడ్లు, బాలమృతం పంపిణీ చేయడం వల్ల ఎంతగానో ఉపయోగపడడంతో పాటు పిల్లలను ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలు, బాలింతలు, గర్భిణీలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మీ, అంగన్ వాడీ టీచర్ పుష్ప, తల్లులు, గర్భిణీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**గడువు ముగిసినా చిట్టీ డబ్బులు చెల్లించకపోవడంతో**

## కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
చిట్టి గడువు ముగిసి నెల గడస్తున్నప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో సదరు చిట్టి బాధితులు సంస్థ కార్యాయలం ఎదుట అందోళన చేపట్టిన సంఘటన జిల్లా కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదారాబాద్ రోడ్డులో గల ఓ సంస్థ పేరిట చిట్టి స్కీం కొన్ని యేండ్ల నడిపిస్తున్నారు. సంస్థలో 25 నెలలుగా నెలకు మూడు వేల చొప్పున 575 మంది చిట్టిదారులు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. చిట్టి సమయం ముగిసి 45 రోజులు గడస్తున్న సదరు డబ్బులు చిట్టి వేసిన బాధితులకు చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయం సదరు సంస్థ యజమానిపై ఒత్తిడి పెంచడంతో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో చిట్టి దారులతో సమావేశం ఏర్పాటు చేసి డబ్బులు చెల్లించడానికి గడువు కావాలని కోరినట్లు తెలిపారు. సదరు చిట్టి యజమాని మాటలపై నమ్మకం లేకపోవడంతో చిట్టిదారులు కార్యాలయం ఎదుట అందోళనకు దిగారు. చిట్టి యజమాని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు చెల్లిస్తాని సమయం కావాలని వేడుకున్నప్పటికి బాధితులు మాత్రం మొండికేసి కార్యాలయంలోనే కూర్చున్నారు.



చిట్టి యజమానిని నిలదీస్తున్న బాధితులు



ఛలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

## 'ఛలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

**హుస్నాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి విద్యార్థి,యువజనులను ఎనిదేళ్ళుగా కాలాయాపన చేస్తూ యువత బతుకుల్లో చీకట్లునింపుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చేపట్టిన ఏఐవైఎఫ్ పక్షాన చేపట్టిన పార్లమెంట్‌మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షులు జనగామ రాజ్‌కుమార్,సహాయకార్యదర్శి చింతకింది కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్‌లో వారు పోస్టర్‌ను విడుదల చేశారు.

## విలువలతో కూడిన విద్యతోనే చక్కని భవిష్యత్తు

### -కళాశాల డైరెక్టర్, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి

**గజ్వేల్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థులకు చక్కటి భవిష్యత్తు ఉంటుందని విజేత కళాశాల డైరెక్టర్, కౌన్సిలర్ వంటేరు గోపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ వంటేరు ఉమాదేవిలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజ్ఞా గార్డెన్‌లో విజేత కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో సత్తా చాటేవారిదే పైచేయిగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చక్కటిప్రతిభ చాటుతూ ముందుండాలన్నారు. అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విజేత కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు రాజకీయంగా, ప్రైవేట్ రంగంతో పాటు ఉన్నత స్థితిలో స్థిరపడినట్లు తెలిపారు. ఫ్రెషర్స్ డేలో భాగంగా విద్యార్థులు నృత్యాలు, కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలు, సందేశాత్మక నాటకాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన రాములు, దేవేందర్‌రెడ్డి, ఆడెపు నర్సింలు, శివకుమార్‌గౌడ్, రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మేకల కనకయ్య

**మర్కుక్, నవంబర్ 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బైండ్ల బాలయ్య అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల తెరాస బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు పాములపర్తి టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్, ఉపసర్పంచ్ పద్మనర్సింలు, నాయకులు చెక్కల నర్సింలు, జిల్లా యూత్ విభాగం సభ్యులు కర్ణాకర్, బండి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**శివ్వంపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చంది గ్రామానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. చంది గ్రామానికి చెందిన వారాల కిష్టయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం కల్పించారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన ఊశగారి వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు అందజేశారు. అలాగే గువ్వల కుమార్ ప్రమాదవశాత్తు కాలు విరిగిన విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త వారి ఇంటికి వెళ్లి రూ. 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉమా అనిల్ ప్రసాద్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు పి. ముత్యంరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బలవంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



గొర్రెలకు వ్యాక్సినేషన్ వేస్తున్న దృశ్యం

## గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది

### గొర్ల కాపరుల సహకార సంఘం మెదక్ జిల్లా చైర్మన్ శ్రీహరియాదవ్

**కొండపాక, నవంబర్ 21, ప్రభాతవార్త :** గతంలో ఎన్నాడు లేని విధంగా తెలంగాణలో టిఆర్ఎస్ సర్కారు గొర్ల పెంపకందారుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల కాపరుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ నిఖల ఆధ్వర్యంలో గొర్రెలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వ్యాక్సినేషన్ అమ్మ తల్లి, నీలి నాలుక వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. గొర్రెల కాపర్లు వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు నూనె కుమార్ యాదవ్, అరెపల్లి మహాదేవ్, గురజాడ బాలాజీ, పిల్లి నాగరాజు, గుండెల్లి అంజనేయులు యాదవ్, ఎర్రబోయిన కనకయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప్ చందర్‌యాదవ్, గొర్రెకాపర్లు దోమల నర్సింలు యాదవ్, కోడెల ఐలయ్య యాదవ్, జక్కుల బాలయ్య, శ్రీనివాస్, చిక్కుడు భాను, శ్యామ్, సంతోష్, బాబు, భరత్, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొహెడ, నవంబర్ 21, ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో సోమ వారం మండల కేంద్రంలోని పాలకేంద్రం వద్ద లయన్ ఎన్‌విరావు, కరీం నగర్ 2వ విడిజీ అధ్వర్యంలో కందారపు ప్రసాద్ ల్యాబ్ టెక్నిషియన్ ఉచితంగా 70 మంది పాడి రైతులకు మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 18 మందికి షుగర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు. అనం తరం షుగర్ వ్యాధిపై అవగాహన కల్పించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అఫ్ కోహెడ కోశాధికారి కందారపు ప్రసాద్, సీనియర్ సభ్యులు దొమ్మాట జగన్‌రెడ్డి, పేరియాల సుధాకర్ రావు, గంగం సంతోష్‌రెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, బండ జగన్, పొన్నాల లక్ష్మణ్, పాలకేం ద్రం చైర్మన్ ముంజ రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch, Hyderabad, is dealing with financing business in the course of business **Sri. THUMU RAMA KRISHNA S/o THUMU BALAIAH,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No. 1-100/1 (Assessment No.327923700141), admeasuring 125-50 Square Yards, builtup area 720-00 Square Feets, Situated at Bandathimmapur Village, Mulugu Mandal, Siddipet District and Bounded by: North: House of Byagari Pentaih, South: House of Thumu Andalu, East: C.C.Road, West: Open Plot of Boini Narsimlu, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5, Baghlingampally, Hyderabad-500044,
Email: Nagasri_valli@yahoo.co.in
Mobile: **9395375845**

